# భాగం 2:

# మనకొరకు దేవుని పూర్వోత్తర సంబంధం

“వాస్తవము” లేక నిజస్థితి అని మనం పిలిచే పెద్ద పటంనుండి మనం ఏదైనా అర్థం చేసికోవాలనుకుంటే, ఉన్నదంతా యిలా ఎందుకుందో మనం ఆలోచింపవలసి యుంది. మొదటి భాగంలో మనం ఎక్కడ విడిచిపెట్టామో అక్కడ మనం ప్రారంభించవచ్చు. ఎప్పుడూ ఉండి, సమస్తాన్ని ఎరిగి, సర్వ శక్తిమంతుడైయున్న దేవుని అక్కడ మనం పరిశీలించాం. ఆత్మయైయున్న దేవుని యొక్క అసలైన సారములోని ప్రాథమిక విశేషాలవి.

దేవుని స్వభావంలోనుండి బయటికి వచ్చిన కొన్ని ఫలితాలను గూర్చి మనం క్లుప్తంగా మాట్లాడుకున్నాం. మనం యిప్పుడు ఆ చర్చనీయాంశాన్ని తీసికొని దాన్ని సంపూర్ణంగా వృద్ధి చేద్దాం. ఇది జరగాలి, లేనట్టయితే, దేవుని మనము ఉదారమైన, దూరముగా నున్న మనోగోచరమైన “శక్తి” గానే ఆలోచింప మొదలుపెడతాం. సర్వజ్ఞానియైన దేవుడు ఈ సమస్యను ఎరుగకుండా పోలేదు. మరియు ఆయనకు సంబంధించి మనం ఏమైయుండాలో అనే విషయముపై ఆయన జాగ్రత్త తీసికొన్నాడు. ఆయన తీసికొన్న జాగ్రత్త, “మనకొరకు దేవుని పూర్వోత్తర సంబంధం” అనే పేరుతోనున్న ఈ భాగం చుట్టివస్తుంది.

మనకొరకు దేవుని పూర్వోత్తర సంబంధం అని మనం మాట్లాడినప్పుడు, ఆయన ఎలా వచ్చాడు అనే దానితో మనం పోరాడడం లేదు. ఆయన ఉనికి యివ్వబడింది, అయితే, మనతో చేర్చి, ఎలాగు ఎందుకు ప్రతీది ఉండ వచ్చింది అనేదానితో మనం పోరాడుతున్నాం. మనమేమైయున్నామో అలా ఎందుకున్నాం? మనం ఉన్న లోకం అది ఉన్నట్టు ఎందుకు ఉంది?

ఈ ప్రశ్నలకు జవాబులు మనకు ఎలా సహాయపడతాయి? నేటిని దాటి దేనిని గూర్చియైనా మనం ఎందుకు పట్టించుకోవాలి? దీని అంతటిలో దేవునికున్న “అక్కర” లేక అభిలాష ఏమి? మన ఎదుట ఉంచబడిన సవాలు అధైర్యపరచుతోంది. ఏదియెలాగున్నా, మనం ఈలాటి విషయాలలో అక్కర చూప నిరాకరించినట్లయితే, ఏ మార్గాన్ని అనుసరించాలో అది ఎక్కడ అంతమౌతుందో నిశ్చయంలేనివారమై – మన జీవితాలను ఒక ప్రత్యేకమైన వ్యక్తిని గూర్చి పరస్పర విరుద్ధమైన ఆలోచనలతో వెనుకటి తావునకు చేరుకుంటాం.

ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను; ... దేవుని ఆత్మ జలములపైన అల్లాడు చుండెను (ఆది. 1:1, 2).

పూర్వకాలమందు నానాసమయములలోను నానావిధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయనద్వారా ప్రపంచములను నిర్మించెను (హెబ్రీ. 1:1, 2).

ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను, ఆయన ఆదియందు దేవునియొద్ద ఉండెను సమస్తమును ఆయన మూలముగా కలిగెను ... ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను (యోహాను 1:1-4).